**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**ప్రాంతీయ వార్తలు**

**తేదీ: 17.06.2024** **సమయం 18.10 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. అర్హులైన రైతులందరికి ఆగస్టు 15 నాటికి 2 లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం విధివిధానాలు రూపొందిస్తోంది.
2. బీఆర్.ఎస్ నూతన కార్యనిర్వాహక అధ్యక్షుడిగా తాను బాధ్యతలు చేపడుతున్నట్లు, అలాగే పార్టీని వీడుతున్నట్లు సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని ఆపార్టీ సీనియర్ నేత, సిద్ధిపేట శాసనసభ్యులు హరీష్ రావు ఖండించారు.
3. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనుల పట్ల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆందోళన వ్యక్తం చేశారు.
4. రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు ఈద్ – ఉల్ – అజా (బక్రీద్) పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు.
5. హైదరాబాద్ నగరంలోనూ, పరిసర ప్రాంతాల్లో ఈ సాయంత్రం భారీ వర్షం కురిసింది.

---------------------

LOAN WAIVER

అర్హులైన రైతులందరికీ ఆగస్టు 15 నాటికి 2 లక్షల రూపాయల రుణమాఫీ అమలుచేసేందుకు తెలంగాణ ప్రభుత్వం విధివిధానాలు రూపొందిస్తోంది. అర్హులకు మాత్రమే రుణమాఫీ అమలు చేసేందుకు అధికారులు ప్రతిపాదన సిద్ధం చేస్తున్నారు. పాస్ బుక్, రేషన్ కార్డులు ఆధారంగా మాత్రమే ఈ ప్రయోజనం అందించాలని అధికారులు ప్రతిపాదనలు తయారుచేస్తున్నారు. పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, పన్ను చెల్లింపు దారులు, ఉద్యోగులకు ఈ రుణమాఫీ వర్తింప చేయరాదని ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయం తీసుకుంది. డిసెంబర్ 12 2018 నుండి తీసుకున్న, రెన్యూ చేసుకున్న పంట రుణాలను మాఫీ చేయనున్నారు. (DESK)

---------------

HARISH RAO

బీఆర్.ఎస్ నూతన కార్యనిర్వాహక అధ్యక్షుడిగా తాను బాధ్యతలు చేపడుతున్నట్లు, అలాగే బీఆర్.ఎస్ పార్టీని వదిలి పెడుతున్నట్టు సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని బీఆర్.ఎస్ సీనియర్ నేత, సిద్ధిపేట ఎం.ఎల్.ఏ హరీష్ రావు ఖండించారు. తప్పుడు వార్తలను ప్రచారం చేయడం మానుకోవాలని ఆయన ప్రజలను, ముఖ్యంగా మీడియాకు విజ్ఞప్తి చేశారు. తన వంటి నమ్మకం ఉన్న, విశ్వాసం ఉన్న నాయకుడుపై ఇటువంటి తప్పుడు వార్తల ప్రభావం ఏమి ఉండదని ఆయన చెప్పారు. యూటూబ్ ఛానల్ లో సంచలనం సృష్టించడానికి ఇటువంటి తప్పుడు వార్తల ప్రచారం చేయవద్దని ఆయన హైదరాబాద్ తెలంగాణ భవన్ లో విలేకరుల సమావేశంలో కోరారు. తాను బీఆర్.ఎస్ అధ్యక్షుడు చంద్రశేఖర్ రావు నమ్మకమైన సైనికుడిని అని , పార్టీని విడిచిపెట్టే ప్రశక్తి లేదని స్పష్టం చేశారు. తప్పుడు వార్తలు ప్రచారం చేసేవారికి తాను లీగల్ నోటీసులు పంపిస్తానని హెచ్చరించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజల సమస్యలపై దృష్టిసారించి ప్రాధాన్యతా ప్రాతిపదికనా వాటిని పరిష్కరించాలని కోరారు. జాబ్ క్యాలెండర్ ను ప్రకటించాలని హరీష్ రావు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానం మేరకు 25 వేల డీఎస్సీ పోస్టులకు పరీక్షలను నిర్వహించడంతో పాటు 2వేల గ్రూప్ – 2 పోస్టులను, 3వేల గ్రూప్ -3 పోస్టులను భర్తీ చేయాలని కోరారు. (DESK)

---------------

CHANDRABABU

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జీవాధారంగా ఉన్న పోలవరం ప్రాజెక్టును ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సందర్శించి సమీక్ష జరిపారు. ప్రాజెక్టు ప్రస్తుత పరిస్థితి పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. గత టీడీపీ ప్రభుత్వంలో 72శాతం మేరకు ప్రాజెక్టు పూర్తవ్వగా ఇప్పుడు మొత్తం మొదటికి వచ్చిందని ఆయన అన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తవ్వడానికి నాలుగు సంవత్సరాల సమయం పడుతుందని అధికారులు చెబుతున్నట్లు కూడా చంద్రబాబు నాయుడు తెలిపారు.

(DESK)

---------------

TRAIN ACCIDENT

పశ్చిమ బెంగాల్ లో ఈ ఉదయం కంచన జంగా ఎక్స్ ప్రెస్ గూడ్స్ రైలును ఢీకొన్న ప్రమాదంలో సహాయ రక్షణ పనులు పూర్తయ్యాయని రైల్వే బోర్డు ఛైర్మన్ జయవర్మ చెప్పారు. విలేకరులతో ఆమె మాట్లాడుతూ.... ముగ్గురు రైల్వే సిబ్బందితో సహా 8 మంది ఈ ప్రమాదంలో చనిపోయారని తెలిపారు. సిగ్నల్ ను గమనించలేకపోయిన గూడ్స్ రైలు లోకోపైలెట్ తో పాటు అసిస్టెంట్ లోకో పైలెట్ కూడా ఈ ప్రమాదంలో మరణించారని, గాయపడ్డవారిని ఉత్తర బెంగాల్ కాలేజీ ఆసుపత్రిలో చేర్పించినట్లు చెప్పారు. ఈ ప్రమాదంలో సుమారు 50 మంది గాయపడ్డారు. అగర్తలా - సెల్డా మార్గంలో అన్ని రైల్వే స్టేషన్లలో హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేశారు. ఈ ప్రమాదానికి మానవ తప్పిదం కారణమని ప్రాథమిక దర్యాప్తులో తేలిందని జయవర్మ అన్నారు. ఇలా ఉండగా బాధితులకు పెంచిన నష్టపరిహారం చెల్లించడం జరుగుతుందని రైల్వేశాఖ మంత్రి అశ్విణి వైష్ణవ్ తెలిపారు. మృతులకు 10 లక్షల రూపాయల చొప్పున, తీవ్రంగా గాయపడ్డవారికి 2 లక్షల 50 వేల రూపాయలు, స్వల్ప గాయాలైనవారికి 50 వేల రూపాయల చొప్పున చెల్లించ నున్నట్లు మంత్రి తెలిపారు. ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి నుంచి 2 లక్షల రూపాయల చొప్పున ఎక్స్ గ్రేషియాను నరేంద్ర మోది ప్రకటించారు. ఈ మొత్తాన్ని మృతు కుటుంబాలకు అందజేస్తారు. (NSD)

---------------

UNION MINISTERS

కేంద్రమంత్రులుగా పదవీ చేపట్టిన కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు ఎల్లుండి రాష్ట్రానికి వస్తున్న సందర్భంగా వారికి స్వాగతం పలికేందుకు భారతీయ జనతా పార్టీ విస్తృతంగా ఏర్పాట్లు చేస్తోంది. కేంద్ర మంత్రులుగా బాధ్యతలు చేపట్టాకా వారు రాష్ట్రానికి రావడం ఇదే మొదటిసారి. వారికి ఘనస్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేశారు. పార్టీ రాష్ట్ర శాఖ కార్యాలయం సమీపంలో సమావేశం కూడానిర్వహిస్తారు. (DESK)

---------------

ELECTION

మహారాష్ట్ర, హర్యాణా, ఝూర్ఖండ్, జమ్ము కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలకు ఇన్ ఛార్జీలను, కో ఇన్ ఛార్జీలను బీజేపీ నియమించింది. కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని జమ్ము కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ఇన్ ఛార్జీగా నియమించారు. (NSD)

---------------

EID-UL-AZHA

రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు ఈద్ – ఉల్- అజా పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. దేవుని ఆదేశం మేరకు హజ్రత్ ఇబ్రహిం తన కుమారుడిని బలి ఇచ్చేందుకు ఒప్పుకున్న సందర్భంగా ఈ పండుగ జరుపుకుంటారు. ఉదయం ఈద్గాలలో, మసీదుల్లో ప్రత్యేక ప్రార్ధనలు జరిగాయి. అనంతరం ముస్లిం సోదరులు పరస్పరం ఈద్ ముబారక్ చెప్పుకున్నారు. హైదరాబాద్ లో ప్రధానంగా మీరాలం ఈద్గాలో, మక్కా మసీదులో ప్రత్యేక ప్రార్ధనలు జరిగాయి. ఈ సందర్భంగా మసీదుల్లో ఇమామ్ లు మాట్లాడుతూ... శాంతి, సామరస్యాలతో పండుగ జరుపుకోవాలని, సోదరభావాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. (DESK)

---------------

RAINS

ఈ సాయంత్రం హైదరాబాద్ లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. నాంపల్లి, బషీర్ బాగ్, లిబర్టీ ఎరియా, హిమాయత్ నగర్, లకిడీకాపూల్ తదితర ప్రాంతాలలో రహదారులు జలమయం అయ్యాయి. అమీర్ పేట్, రాజేంద్రనగర్, అత్తాపూర్, ఎస్.ఆర్ నగర్, ఎర్రగడ్డ, యూసుఫ్ గూడ, లంగర్ హౌస్, గండిపేట్ మొదలైన ప్రాంతాల్లోని లోతట్టు ప్రాంతాలు

మునిగిపోయాయి. మలక్పేట్, ఛాదర్ ఘాట్, సైదాబాద్, సంతోష్ నగర్, చంపాపేట్, సరూర్ నగర్, చైతన్యపురి తదితర ప్రాంతాల్లో కూడా వర్షం కురిసింది. జీహెచ్.ఎం.సీ విపత్తు నిర్వహణ బృందాలు రంగంలోకి దిగి సహాయ రక్షణ పనులు చేపట్టాయి. కాగా రాష్ట్రంలో వచ్చే మూడు రోజుల్లో కూడా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. (PTC/HYD)

---------------

NCERT

ఎన్సీఈఆర్టీ పాఠ్య పుస్తకాల్లో రాజ్యాంగాన్ని అనుసరించి భారత్, ఇండియా అనే పదాలను ఉపయోగిస్తామని జాతీయ విద్యా పరిశోధన శిక్షణ మండలి డైరెక్టర్ దినేష్ ప్రసాద్ సకలాని అన్నారు. పుస్తకాలలో ఈ రెండు పదాలను ఉపయోగిస్తామని, భారత్ అనే పదం, ఇండియా అనే పదంతో మండలికి ఎటువంటి అభ్యంతరం లేదని తెలిపారు. (DESK)

---------------

POWER

ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం రామగుండంలో తెలంగాణ కోసం ప్రత్యేకంగా NTPC నిర్మించే 2 వేల 4 వందల మెగావాట్ల విద్యుత్ కేంద్రం నుంచి విద్యుత్ కావాలో వద్దో జూలై నెలాఖరు లోగా తేల్చి చెప్పాలని కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ రాష్ట్ర విద్యుత్ శాఖకు సూచించారు. విభజన చట్టం ప్రకారం 4 వేల మెగా వాట్ల ప్లాంట్ ను తెలంగాణ కోసం ప్రత్యేకంగా నిర్మించాల్సి ఉండగా, ఇప్పటికే 16 వందల మెగా వాట్ల ప్లాంట్ ను తెలంగాణ విద్యుత్ కేంద్రం పేరుతో రామగుండంలో NTPC నిర్మించింది. దీన్నించి రోజుకు 3 కోట్ల యూనిట్ల కరెంట్ ను తెలంగాణ సరఫరా చేస్తుంది. మిగిలిన 2 వేల 4 వందల మెగావాట్ల ప్లాంట్ ను నిర్మించనున్నామని, దీన్నించి విద్యుత్ కొనుగోలు ఒప్పందం చేసుకుంటారో లేదో స్పష్టం చేయాలని కేంద్ర మంత్రి తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. (DESK)

---------------

SINGARENI

ఉద్యోగులకు సమాచారాన్ని, సేవలను అందించడంలో విరివిగా సాంకేతికతను ఉపయోగిస్తున్న సింగరేణి సంస్థకు ఎక్స్ ప్రెస్ కంప్యూటర్ సంస్థ ఉత్తమ ఐటీ సర్వీసెస్ కంపెనీ

అవార్డును అందించింది. నిన్న జైపూర్ లో జరిగిన కార్యక్రమంలో ఎక్స్ ప్రెస్ కంప్యూటర్ సంస్థ ఈ పురస్కారాన్ని ప్రదానం చేసింది. (PN)

---------------

MARKET

ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ వ్యవసాయ మార్కెట్ నూతన పాలక వర్గం ఈరోజు ప్రమాణస్వీకారం చేసింది. కౌటారంకు చెందిన సిద్దల్ల దేవయ్య మార్కెట్ కమిటీ ఛైర్మన్ గా, వర్ల తిరుపతి వైస్ ఛైర్మన్ గా ప్రమాణం చేశారు. అలాగే మరో 11 మంది డైరెక్టర్లుగా ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రైతులకు సమస్యలు రాకుండా తాము చర్యలు తీసుకుంటామని చెప్పారు.(PTC)

---------------

AGNIPATH

అగ్ని పథ్ పథకాన్ని సైనిక్ సమ్మాన్పథకంగా పేరు మార్చి మళ్ళీ అమల్లోకి తెచ్చారని వచ్చిన వార్తలు అసత్యమని ప్రభుత్వం స్పష్టం చేసింది. అగ్ని పథ్ పథకాన్ని మార్చేవిషయమై ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని పత్రికా సమాచార కార్యాలయంతెలియచేసింది. (NSD)

---------------

**HARISH RAO:** Senior BRS leader and Siddipet MLA T Harish Rao dismissed reports in social media about him taking the reins of the BRS as the new working president or quitting the party to join others. He urged people, especially the media, to refrain from spreading such malafide reports. He urged those who are spreading false news in social media that not to damage the credibility and loyalty of a leader like him.Media should refrain from putting up such thumbnails on their YouTube channels to sensationalise their news, he said during a press conference at telangana bhavan today. Harish Rao further said that he was a loyal foot soldier of BRS president K Chandrasekhar Rao and there was no question of him quitting the party. He warned that hereafter he will send legal notices to those spreading such malafide news and initiate necessary legal action. The former Minister demanded that the State government focus on issues plaguing the people of Telangana and address them on a